CAREERINDIA

**Code No. 05**

Total No. of Questions : 48 ] [ Total No. of Printed Pages : 4

**June/July, 2009**

# TELUGU

Time : 3 Hours 15 Minutes ] [ Max. Marks : 100

I. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యములో సమాధానములు వ్రాయునది : 5 × 1 = 5

1) తిక్కన ఏ కాలంవాడు ?

2) ప్రణయ పరీక్ష వ్రాసినదెవరు ?

3) శ్రీరామునితో పాటు ఉన్నదెవరు ?

4) జాతి ధనం పెరిగేది ఎపుడు ?

5) ఖడ్గ తిక్కన తండ్రి పేరేమి ?

II. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యములో సమాధానములు వ్రాయునది : 5 × 1 = 5

6) కపోత రాజెవరు ?

7) పింగళి సూరన తెచ్చిన ఫాషను ఏది ?

8) మన దేశ వ్యవహార భాషగా ఉండే దేశీయ భాష ఏది ?

9) మతి మరీపులో పేరు పొందినవారెవరు ?

10) రక్తదానం వల్ల ఎయిడ్స్ వస్తుందా ?

III. ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగము లేకుండా పూరించునది : 1 × 4 = 4

11) ద్రోవది బంధురంబయిన ........................... లేచియార్తయై.

12) స్వాగతమో ........................... సభా ముఖమ్మునన్.

[ Turn over

www.careerindia.com

CAREERINDIA



IV. ఈ క్రింది పద్యములలో *ఒకదానికి* భావము వ్రాయునది : 1 × 5 = 5

13) బారులు తీర్చి భూపతులు బంగరు గద్దెల మీద గూరుచు
న్నారు - వెలుంగుచుండె నయనమ్ములు ముందొక పెద్ద విల్లు శృం
గార మధూక మాలికను గైకొని జానకి చూచువారి నో
రూరగ తండ్రి ప్రక్క నిలుచున్నది ముద్దుల పెండ్లి కూతురై.

14) క్వణదణు కింకిణీ కలిత కాంచన మేఖలయై ఝుళం ఝుళ
న్మణిమయ శింజిని ధ్వనుల మార్మొగమై విదలించె ఆమె కొం
గును అపరంజి కాంచి తెగి కూలెను కర్ణుని హస్త వేగ చా
రణమున, హేమరత్న మణిరంజిత కోమల కుట్టి మమ్మునన్.

V. ఈ క్రింది వానిలో *రెండింటికి* సమాధానాలు వ్రాయునది : 2 × 5 = 10

15) కౌరవ సభలో ద్రౌపదికి జరిగిన పరాభవం ఎట్టిది ?

16) భానుమతి కర్ణులు చదరంగం ఆడిన విధానాన్ని వివరించండి.

17) స్వాతంత్ర్యం అనగానేమో వివరించండి.

VI. ఈ క్రింది ప్రశ్నలలో *రెండింటికి* సమాధానములు వ్రాయునది : 2 × 5 = 10

18) హిరణ్యకుడు పావురాలను రక్షించిన విధానాన్ని వివరించండి.

19) డైరీ రాయడం వల్ల కలిగే లాభాలు ఏమిటి ?

20) 'బోన్‌సాయ్' మొక్కలకీ, ఆరు బయట పెంచే చెట్లకీ గల భేదాన్ని తెల్పండి.

VII. ఈ క్రింది వానిలో *మూడింటికి* సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయునది : 3 × 3 = 9

21) రత్నంబొరునిచే నన్వేషింపబడుగాని యొరు నన్వేషించునే ?

22) విరిగిన నిను జూచి విరిగెను పాలు.

23) సంఘీభవించి యెంతటి కార్యమైన సాధింపవచ్చు.

24) ఈ వ్యాప్తిని అణచడం నిప్పును కొంగున దాచినట్లే.

25) అదృష్టమున్నచో శివానుగ్రహము కలుగ గలదు.

26) నేను వీరుడనే కాని, క్రూరుడను గాను.

www.careerindia.com

CAREERINDIA



VIII. ఈ క్రింది వానిలో ఒకదానిని గురించి వ్రాయునది : 1 × 10 = 10

27) వీరేంద్ర చోళుని రాజద్రోహం

28) విశ్వనాథ నాయకుని రాజభక్తి

29) శ్రీకృష్ణదేవరాయల రాజనీతి

IX. ఈ క్రింది వానిలో మూడింటిని విడదీసి సంధి పేరు, సూత్రం వ్రాయునది : 3 × 2 = 6

30) ఖండాంతరము

31) ధరేశుడు

32) అత్యంత

33) రసైక

34) మనోరథము

35) జగన్నాటకము

X. ఈ క్రింది వానిలో నాల్గింటికి విగ్రహవాక్యములు వ్రాసి, సమాసములను పేర్కొనునది : 4 × 1 = 4

36) అన్నదమ్ములు

37) తురంగశ్రేణి

38) లేతనవ్వు

39) పంచపాండవులు

40) చంద్రవదన

41) అనుదినం

XI. ఈ క్రింది వానిని గణవిభజన చేసి, యతిని గుర్తించి, అది ఏ పద్యపాదమో తెలుపునది : 4

42) ''మాటలేటికి జాలింపు మా తపంబు''

XII. ఈ క్రింది వానిలో అలంకారాన్ని వివరించుము : 4

43) కొమ్ము టేనుగులవంటి రాచ వస్తాదులెందరో లేచినారు.



www.careerindia.com

CAREERINDIA



XIII. ఈ క్రింది వానిలో ఒకదానిని గురించి వ్రాయునది : 1 × 10 = 10

44) జాతీయ సమైక్యత

45) మత సామరస్యం

46) కంప్యూటర్

XIV. 47) ఈ క్రిందివానిని సంక్షిప్తీకరించండి : 7

ఒకప్పుడు ప్రజలతో సంబంధం లేకుండా పాలకులు నిర్ణయాలు తీసుకోవడం, వాటి ఫలితాలను ప్రజలు అనుభవించడం జరుగుతుండేది. యుద్ధానికి సన్నద్ధ మాతున్నప్పుడు సైతం అదే విధానం. పారిశ్రామిక సమాచార విప్లవాల అనంతరం పరిస్థితి మారింది. ఇప్పుడు సైతం ప్రజల ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా పాలకుల మీద పడుతున్నది. అత్యధిక దేశాలలో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడటం, వలసలను సామ్రాజ్యవాద దేశాలు వదలి వెళ్ళిపోవడం, మూడవ ప్రపంచ యుద్ధం తప్పిపోవడం, అణ్వాయుధాలతో మానవ మారణ హోమాలు జరుగక పోవడం మొదలైనవి ప్రజల అభిప్రాయాలను పాలకులు గౌరవించడం వల్లనే ఏ దేశంలో ఏమి జరుగుతున్నదో ప్రపంచ దేశాలన్ని గమనించడానికి పత్రికలు తోడ్పడుతున్నాయి.

XV. 48) ఈ క్రింది విషయమును తెలుగునకు అనువదించునది : 7

Lal Bahadur Shastri had no fear. He had faith in our ability to drive enemy away. He toured country, addressing meetings. He gave us the inspiring slogan "Jai Jawan, Jai Kisan". To meet food shortage, he asked our people to miss a meal on Monday. In 1965 he visited Hyderabad. He saw our great Nagarjuna Sagar project. People invited him to every place and weighed him in gold. He collected 2·12 lakhs tolas of gold and 1·5 lakhs tolas of silver. He could mobilise men and many for the defence of our motherland.

www.careerindia.com